పట్టాలు లేవని పరిహారం ఇవ్వలేదు

- ఇస్టానుసారంగా తోటలు ధ్వంసం చేస్తే ఎలా?
- ఆవేదన వ్యక్తం చేసిన రీసుపేట, బసవపాలెం గ్రామస్తులు
- చెట్ల తొలగింపు అడ్డగింత

మా పొలంలోని చెట్లను తొలగించొద్దంటూ అడ్డుపడుతున్న కుటుంబం

ప్రజాశక్తి- భోగాపురం (విజయనగరం జిల్లా)

ఏళ్ల తరబడి ఏపుగా పెంచుకున్న జీడి తోటలను భూములకు పట్టాలు లేవని పరిహారం ఇవ్వకుండా జిఎంఆర్ సంస్థ సిబ్బంది ఇస్టానుసారంగా ధ్వంసం చేస్తున్నారని విజయనగరం జిల్లా భోగాపురం మండలం తూడెం పంచాయతీ రీసుపేట, బసవపాలెం గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. నాయకులు కూడా తమ పరిహారం విషయంలో పట్టించుకోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తమ వారి భూముల్లో జిఎంఆర్ సంస్థ చేపడుతున్న చెట్ల తొలగింపును శనివారం రైతులు అడ్డుకున్నారు. బసవపాలెం రెవెన్యూ పరిధిలో అంతర్జాతీయ విమానాశ్రయం సెక్యూరిటీ విభాగమైన సెంట్రల్ ఇండ్రస్టీరియల్ సెక్యూరిటీ ఫోర్స్ (సిఐఎస్ఎఫ్) సిబ్బంది ఉండేందుకు నివాస గృహాలు నిర్మించనున్నారు. ఇందుకోసం సర్వే నెంబరు 25లో 25 ఎకరాల ప్రభుత్వ భూమిని సేకరించారు. ఇందులో డి-పట్టా మూడున్నర ఎకరాలు కూడా ఉంది. పట్టాలు ఉన్నందున ఆ భూమికి ఎకరాకు రూ.53 లక్షలు నష్టపరిహారం ఇచ్చేందుకు అధికారులు నిర్ణయించారు. మిగతా 22 ఎకరాల భూములకు పరిహారం ఊసెత్తలేదు. ఈ భూములు కూడా రైతుల ఆధీనంలోనే ఉన్నా పరిహారం ఇవ్వడానికి ముందుకు రాలేదు. దీంతో, తాతదండ్రుల నుంచి ఏళ్ల తరబడి సాగు చేసుకుంటున్న తమ భూములకు పరిహారం ఇవ్వకపోవడం దారుణమని సుమారు 40 మంది రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అడ్డుకున్నా జెసిబితో జీడితోట్ల తొలగింపు

ఈ భూముల్లో రైతులు పెంచుకున్న జీడి తోటలను గత రెండు రోజుల నుంచి జిఎంఆర్ సంస్థ సిబ్బంది జెసిబిలతోపాటు రంపం మిషన్లతో తొలగిస్తున్నారు. తాము అడ్డుకుంటున్నప్పటికీ పక్కకు తోసేసి మరీ దౌర్జన్యంగా తొలగిస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొంత మంది రైతులు చెట్ల దగ్గరకు జెసిబిలు రాకుండా అడ్డుకున్నారు. మరి కొంతమంది రైతులు అందుబాటులో లేకపోవడంతో వారి తోటల్లోని చెట్లను జిఎంఆర్ సిబ్బంది తొలగించారు. ఒక మాజీ ఆర్మీ అధికారి తన భూమికి సంబంధించిన పేపర్లు ఉన్నాయని చెప్పడంతో తహశీల్దారు కార్యాలయానికి వెళ్లి చూపించాలని అక్కడ ఉన్న అధికారులు సూచించారు.

మహిళలమని చూడకుండా దౌర్జన్యం చేస్తున్నారు

ఎన్నో ఏళ్ల నుంచి ఈ భూముల్లో మేమంతా సాగు చేసుకుంటున్నాం. ఎప్పటి నుంచో పెంచిన జీడి చెట్లను నష్టపరిహారం ఇవ్వకుండా నరికేస్తున్నారు. అడ్డుపడితే జిఎంఆర్ సంస్థ సిబ్బంది మహిళలమని చూడకుండా దౌర్జన్యం చేస్తున్నారు. నా భుజంపై చేయివేసి మరి తోసేశారు. ఇది చాలా దారుణం. మమ్మల్ని నాయకులు, అధికారులు ఆదుకొని నష్టపరిహారం ఇవ్వాలి.

-రీసు పాప, మహిళా రైతు, బసవపాలెం.

సినీ గేయ రచయిత జాలాది భార్య మృతి

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్

ప్రముఖ తెలుగు సినీ రచయిత కీర్తిశేషులు జాలాది రాజారావు సతీమణి జాలాది ఆగ్నేశమ్మ శనివారం మృతి చెందారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె విశాఖలోని సెవెన్ హిల్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం మధ్యాహ్నం సుమారు 3 గంటల ప్రాంతంలో తుది శ్వాస విడిచారు. జాలాదిగా పేరుగాంచిన జాలాది రాజారావు 275 సినిమాల్లో 1500కు పైగా పాటలను రచించారు. సినీ గేయ రచయితగా ఆయన ప్రయాణంలో జాలాది ఆగ్నేశమ్మ ప్రముఖ పాత్ర పోషించారు. ఆమె మృతి పట్ల పలువురు సినీ ప్రముఖులు, రాజకీయ నాయకులు, అభిమానులు సంతాపం తెలియజేశారు. ఆగ్నేశమ్మ కుమార్తె డాక్టర్ జాలాది విజయ అనేక సాంస్కృతిక కార్యక్రమాలను నగరంలో నిర్వహిస్తూ గుర్తింపు పొందారు. ప్రస్తుతం విశాఖపట్నం పార్లమెంట్ స్థానం నుంచి సమాజ్‌వాది పార్టీ అభ్యర్థిగా పోటీ చేశారు. ఆగ్నేశమ్మ అంత్యక్రియలు ఆదివారం జరగనున్నాయని కుటుంబ సభ్యులు తెలిపారు.

నాగ్‌పుర్‌లో 56 డిగ్రీల ఉష్ణోగ్రత నిజం కాదు : వాతావరణ శాఖ

నాగ్‌పుర్ : మహారాష్ట్రలోని నాగ్‌పుర్‌లో ఉన్న ఓ వాతావరణ స్టేషన్‌లో గురువారం 56 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదవ లేదని, ఎలక్ట్రానిక్ సెన్సార్‌లో లోపం వల్ల అలా జరిగిందని భారత వాతావరణ శాఖ వెల్లడించింది. నాగ్‌పుర్‌లో భారత వాతావరణ విభాగం నాలుగు ఆటోమేటిక్ వెదర్ స్టేషన్స్‌ను ఏర్పాటు చేసింది. వీటిలోని సోనేగావ్‌లోని ఎడబ్ల్యూఎస్ స్టేషన్‌లో 54 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదవగా.. ఉత్తర అంబాజరీ రోడ్డులోని ఐఎండి కేంద్రంలో రికార్డు స్థాయిలో 56 డిగ్రీలు నమోదైంది. మిగతా రెండు స్టేషన్లలో 44 డిగ్రీలు ఉన్నట్లు రికార్డయ్యింది. ఈ వార్త దేశమంతా వైరల్‌గా మారింది. ఈ క్రమంలోనే వాతావరణ శాఖ దీనిపై అధికారిక ప్రకటన విడుదల చేసింది. "మే 30న 56 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదవ్వడం నిజం కాదు. దీన్ని అధికారికంగా ధ్రువీకరించడంలేదు. నాగ్‌పుర్‌లో ప్రాంతీయ వాతావరణ కేంద్రం నిర్వహిస్తున్న వాతావరణ స్టేషన్‌లో ఉష్ణోగ్రతలు నమోదయ్యే సెన్సార్ సరిగా పనిచేయడం లేదు. దాన్ని బాగు చేసేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారు. ఒక్కోసారి అత్యంత ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లో ఎలక్ట్రానిక్ సెన్సార్లు తప్పుడు ఉష్ణోగ్రతలు నమోదు చేసే అవకాశముంది. అప్పుడు సమీపంలోని మరో వాతావారణ స్టేషన్‌లో నమోదైన రికార్డులతో సరిపోల్చుకుంటాం. నాగ్‌పుర్‌లో 56, 54 డిగ్రీలు ఇలా సెన్సర్ల తప్పిదం వల్లే నమోదయ్యాయి. సమీపంలోని మరో స్టేషన్‌లో 44-45 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది" అని వాతావరణ అధికారులు వెల్లడించారు. ఇటీవల ఢిల్లీలోని ముంగేష్‌పుర్‌లో 52.9 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైన సంగతి తెలిసిందే. ఢిల్లీ చరిత్రలో ఇదే అత్యధికం కావడంతో వాతావరణ శాఖ స్పందించింది. ఆ వాతావరణ స్టేషన్‌లోని సెన్సార్ సరిగా పనిచేస్తుందో, లేదో తనిఖీ చేస్తున్నట్లు తెలిపింది.

మామిడి పండ్ల మేళా అదుర్స్

ప్రజాశక్తి- ఎంవిపి.కాలనీ (విశాఖ)

విశాఖలోని ఎంవిపి.కాలనీ డబుల్ రోడ్డులోగల గిరిజన భవనంలో శనివారం ఏర్పాటు చేసిన మామిడి పండ్ల మేళాకు నగర వాసులు పోటెత్తారు. సహజ సిద్ధంగా పండించి, ముగ్గించిన వివిధ రకాల జాతుల మామిడి పండ్లను ఇక్కడ ప్రదర్శనకు, అమ్మకానికి ఉంచారు. తొలుత ఈ మేళాను ప్రకృతి వ్యవసాయదారుల సేవా సంఘం రాష్ట్ర ప్రతినిధి పిఎల్ఎన్.రాజు ప్రారంభించి మాట్లాడారు. ప్రకృతి వ్యవసాయం చేస్తున్న మామిడి రైతులను ఆదుకోవాలనే సంకల్పంతో రెండు రోజులపాటు ఈ మేళాను ఏర్పాటు చేశామన్నారు. ప్రజలు ఆరోగ్యంగా ఉండాలనే తలంపుతో ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. మామిడిని సాగు చేస్తున్న రైతులకు ప్రభుత్వం మార్కెటింగ్ సౌకర్యం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో తులసి నేచురల్స్ ప్రతినిధి సత్యనారాయణ, పాలెం నేచురల్స్ ప్రతినిధి చవ్వాకుల అశోక్, వ్యవసాయ శాస్త్రవేత్త అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జెసిబితో చదును చేస్తున్న అక్రమార్కులు

చెరువు కబ్జాకు యత్నం

- అడ్డుకున్న రెవెన్యూ అధికారులు

ప్రజాశక్తి- బొబ్బిలి (విజయనగరం జిల్లా)

మున్సిపాలిటీలోని మిలటరీ కాలనీ సమీపంలో ఉన్న చెరువును కబ్జా చేసేందుకు చేపల వ్యాపారి ప్రయత్నించగా రెవెన్యూ ఉద్యోగులు అడ్డుకున్నారు. మిలటరీ కాలనీ సమీపంలో సుమారు రెండెకరాలకుపైగా విస్తీర్ణంలో ఉన్న చెరువును కబ్జా చేసేందుకు పట్టణానికి చెందిన చేపల వ్యాపారి ప్రయత్నించి ప్రొక్లెయిన్‌తో చదును చేయడం ప్రారంభించారు. చెరువును కబ్జా చేస్తున్నట్లు రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ కల్యాణ్ చక్రవర్తికి తెలియడంతో మల్లమ్మపేట, ఇందిరమ్మ కాలనీ విఆర్ఒ శ్రీనివాసరావు, లలితను చెరువు వద్దకు పంపించి కబ్జాను అడ్డుకున్నారు. చెరువును చదును చేస్తున్న ప్రొక్లెయిన్‌ను రెవెన్యూ అధికారులు సీజ్ చేశారు. చెరువులను ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

చర్యలు తీసుకోవాలి : సిపిఎం, సిపిఐ

చెరువు కబ్జాపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు పి.శంకరరావు, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కోట అప్పన్న వేర్వేరుగా ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. చెరువులను ఆక్రమణ చేసిన వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలని కోరారు.

వ్యవసాయ డిప్లమా కోర్సులో ప్రవేశానికి ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ

ప్రజాశక్తి- రంపచోడవరం (అల్లూరి జిల్లా)

ఆచార్య ఎన్‌జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం నిర్వహించే వ్యవసాయ డిప్లమా కోర్సుకు నోటిఫికేషన్ విడుదల చేసినట్లు రంపచోడవరం పాలిటెక్నిక్ ఆఫ్ అగ్రికల్చర్ కాలేజీ ప్రిన్సిపల్ డి సుధాకర్ తెలిపారు. ఈ కోర్స్‌లో ప్రవేశానికి దరఖాస్తుకు పదవ తరగతి ఉత్తీర్ణత, ఇంటర్ ఫెయిలైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. 2023 ఆగస్టు 31 నాటికి 15 నుండి 22 ఏళ్ల మధ్య వయసు కలిగి ఉండాలని, గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో చదివిన విద్యార్థులకు 75:25 నిష్పత్తిలో సీట్లు కేటాయింపు ఉంటుందని తెలిపారు. ఈ నెల 20లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని, మరిన్ని వివరాలకు విశ్వవిద్యాలయం ఎఫఎఫ్ఎఅఆ వెబ్‌సైట్‌ను సందర్శించాలని కోరారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఉన్న ఏకైక పాలిటెక్నిక్ అగ్రికల్చర్ కాలేజీలో 2013 నుంచి రెండేళ్ల అగ్రికల్చర్ డిప్లమో కోర్సు అందుబాటులో ఉందన్నారు. గత సంవత్సరం నలుగురు స్థానిక కాలేజీ విద్యార్థులు అగ్రిసెట్‌లో ర్యాంకులు సాధించారని తెలిపారు. ఈ అగ్రికల్చర్ డిప్లొమా కోర్సులో నాలుగు సెమిస్టర్లు ఉంటాయని, రెండవ సంవత్సరం మొదటి సెమిస్టర్ పిఎఎంపి ద్వారా విద్యార్థులకు నేరుగా వ్యవసాయ విధానాలు, వ్యవసాయ వ్యాపారాలు, ఇతర నైపుణ్యతలను అభ్యసిస్తారని పేర్కొన్నారు. స్థానికులు ఎవరైనా సందేహాలుంటే రంపచోడవరం పాలిటెక్నిక్ ఆఫ్ అగ్రికల్చర్ కళాశాల వేళల్లో నేరుగా సంప్రదించవచ్చని, మరిన్ని వివరాలకు 8247848525 నెంబర్ ఫోన్ చేసి వివరాలు తెలుసుకోవచ్చునని సూచించారు.

విషజ్వరంతో చిన్నారి మృతి

ప్రజాశక్తి- పరిగి (శ్రీసత్యసాయి)

శ్రీసత్యసాయి జిల్లా పరిగి మండల పరిధిలోని మోదా పంచాయతీ ఆనందపాల్యంలో బాలుడు విషజ్వరంతో శనివారం మరణించాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు... ఆనందపాల్యంకు చెందిన అనిరుద్ సాయి (6) గత కొద్ది రోజులుగా జ్వరంతో బాధపడుతున్నాడు. చికిత్స నిమిత్తం హిందూపురం ప్రభుత్వాస్పత్రికి కుటుంబసభ్యులు తీసుకెళ్లారు. అక్కడ నయం కాకపోవడంతో మెరుగైన వైద్యం కోసం బెంగళూరులోని బాప్టిస్ట్ ఆస్పత్రికి తరలించారు. అక్కడ బాలుడు మరణించినట్లు వైద్యులు తెలిపారు. విషజ్వరంతో బాలుడు మరణించిన విషయం తెలుసుకున్న పిహెచ్ఒ వైద్యులు స్వరూప రెడ్డి, పర్యవేక్షకులు వన్నప్ప ఆనందపాళ్యం గ్రామంలో పర్యటించారు. చిన్నారి కుటుంబ సభ్యులతో మాట్లాడి వివరాలు సేకరించారు. గ్రామంలో మలేరియా, డెంగీపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఇటీవల కురిసిన వర్షాలకు వాతావరణం మారడంతో గ్రామీణ ప్రాంతాల్లో విష జ్వరాలు ప్రబలి చిన్నారులు ఆస్పత్రుల పాలవుతున్నారని గ్రామస్తులు చెబుతున్నారు.

కూచిపూడి నాట్య పతాక స్వర్ణోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్

డిసెంబర్ 27, 28, 29 తేదీలలో కూచిపూడి గ్రామంలో కూచిపూడి నాట్య పతాక స్వర్ణోత్సవాలను భారీ స్థాయిలో నిర్వహిస్తున్నట్లు కళా రత్న, విశాఖపట్నం కూచిపూడి కళా కేంద్రం డైరెక్టర్ ఎబి.బాల కొండలరావు, సెంట్రల్ సంగీత నాటక అకాడమీ అవార్డు గ్రహీత పసుమర్తి రామలింగ శాస్త్రి తెలిపారు. శనివారం అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో కూచిపూడి నాట్య అకాడమీ, అభినయం స్కూల్ ఫర్ డ్యాన్స్ అండ్ మ్యూజిక్ సంయుక్త ఆధ్వర్యంలో కూచిపూడి నృత్య కళాకారుల, శిక్షకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కూచిపూడి నాట్య పతాక స్వర్ణోత్సవాల పోస్టర్, వెబ్‌సైట్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెంపటి చిన సత్యం కూచిపూడి నృత్యాన్ని విశ్వవ్యాప్తం చేశారన్నారు. భారతదేశంలో పాటు అనేక దేశాలలో కూచిపూడి నృత్యం ప్రసిద్ధి చెందిందని తెలిపారు. కూచిపూడి గ్రామంలో జరిగే పతాక స్వర్ణోత్సవాల కార్యక్రమానికి పలు దేశాల నుంచి ప్రతినిధులు, గొప్ప గొప్ప నాట్య విద్వాంసులు రానున్నారని చెప్పారు. సమావేశంలో వేదాంతం వెంకట నాగ చలపతిరావు, డాక్టర్ పసుమర్తి వెంకటరమణ పాల్గొన్నారు.

కారాగారాల్లో సంస్కరణల అమలుకు కమిటీలు

- జైళ్ల శాఖ ఐజి డాక్టర్ ఇంద్ల శ్రీనివాసరావు

ప్రజాశక్తి- ఆరిలోవ (విశాఖ)

దేశంలో కారాగారాల ఆధునీకరణ, పటిష్ట సంస్కరణలు అమలు, అభివృద్ధి, జైలు ఉద్యోగులకు పటిష్టమైన శిక్షణ తదితర వాటి కోసం కేంద్ర ప్రభుత్వం జాతీయ స్థాయిలో ప్రత్యేక కమిటీలను నియమించిందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జైళ్ల శాఖ ఐజి డాక్టర్ ఇంద్ల శ్రీనివాసరావు తెలిపారు. విశాఖ కేంద్ర కారాగారాన్ని సందర్శించిన ఆయన శనివారం మీడియాతో మాట్లాడారు. జాతీయ స్థాయిలో జైళ్ల ఆధునీకరణ, సంస్కరణల అమలు కోసం కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన బ్యూరో ఆఫ్ ప్రిజన్స్ అండ్ పోలీస్ రీకనస్ట్రక్షన్ డెవలప్‌మెంట్ (బిపిఆర్‌డి) ఆధ్వర్యాన ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రెండు జాతీయ కమిటీలకు తనను చైర్మన్‌గా నియమించారని చెప్పారు. ఈ కమిటీలు దేశవ్యాప్తంగా ఉన్న జైళ్లను పరిశీలించి వాటికి అనుకూలమైన వ్యవహారాలకు సంబంధించిన నివేదికలు సిద్ధం చేయాలని పేర్కొన్నారు. ప్రస్తుతం సుమారు నెల రోజులుగా ఈ కమిటీలు పనిచేస్తున్నట్లు తెలిపారు. ఈ కమిటీల ద్వారా దేశంలో ఎక్కడైనా కొత్తగా జైలు ఏర్పాటు చేయాలంటే ఎలాంటి స్థలంలో జైలును నిర్మించాలి, జైలు నిర్మాణానికి అనుకూలమైన వాతావరణం ఉంది, వాతావరణానికి తగ్గట్లు ఎలాంటి సౌకర్యాలు, మౌలిక వసతులు ఉండాలి, గ్రీనరీ ఏవిధంగా ఉండాలి, ఎలాంటి రక్షణ గోడలు ఉండాలి, జైలుకు వేసే రంగులు తదితర వాటి గురించి 50 సంవత్సరాలు జీవిత కాలం ప్రామాణికంగా చేసుకొని నివేదిక సిద్ధం చేసి కేంద్రక హోం శాఖకు నివేదిక సమర్పించాల్సి ఉంటుందన్నారు.

మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్
MANAPPURAM HOME FINANCE LTD.
గతంలో మణప్పురం హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్
సిఐఎన్: U65923K12010PIC039179
రిజిస్టర్డ్ ఆఫీసు: 4/470ఏ (ఓల్డ్), దబ్బు/638/ఏ (న్యూ), మణప్పురం హౌస్ వలపాడ్ త్రిపుర్, కెరళ-680567
కార్పొరేట్ ఆఫీసు: మణప్పురం హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్, 3వ అంతస్తు, యూనిట్ నెం.301 నుండి 315, ఎ వింగ్, 'కనకియ వాల్ స్ట్రీట్', అంధేరి-కుర్లా రోడ్, అంధేరి ఈస్ట్, ముంబయి-400093, మహారాష్ట్ర ఫోన్ నెం.022-66211000, వెబ్‌సైట్: www.manappuramhomefin.com

స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)

ఏదైతే, మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ ("MAHOFIN") యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారుడు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ *[యాక్ట్] 2002 (54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 9తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి నోటీసులో తెలిపిన విధంగా రుణగ్రహీతలు మరియు సహ-రుణగ్రహీతలు సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజులలోగా నోటీసులో పేర్కొన్న మొత్తం తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ **డిమాండ్ నోటీసు** జారీ చేయబడింది. రుణగ్రహీత మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం చెందినారు, సదరు రూల్స్ యొక్క 9తో చదువబడే సదరు *[చట్టం] యొక్క సెక్షన్ 13(4) క్రింద ఆతను సంక్రమించిన అధికారాలను వినియోగించి క్రింద వివరించబడిన ఆస్తిని దిగువసంతకందారుడు **లాంఛనప్రాయంగా స్వాధీనం** చేసుకున్నారని ప్రత్యేకంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది. సదరు ఆస్తితో వివిధమైన లావాదేవీలు నిర్వహించరాదని, దిగువ సంబంధిత ఆస్తులతో నిర్వహించబడు ఏవేని లావాదేవీలు మొత్తం **మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్** యొక్క చార్జ్‌కు లోబడి మాత్రమే జరుగునలెనని ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలంగా హెచ్చరించడమైనది.

క్ర. సం	రుణగ్రహీత/ సహ-రుణగ్రహీత పేరు/ లాన్/ ఫ్రాంచ్	స్థిరచించబడిన వడ్డీకి సంబంధించి సెక్యూర్డ్ అస్సెట్ యొక్క వివరణ	పంపబడిన డిమాండ్ నోటీసు తేది & బాకీపడిన మొత్తం	స్వాధీనత తేది
1	మురికిపూడి సుభాషిణి (శ్రీ వెంకట నాగ సాయి కళ్యాణ్ /PU90PULONS000005000004/ విజయవాడ	ప్లాట్ నెం.3116 మరియు 3117, బ్లాక్ నెం.124, అసిస్ట్ నెం.30215, మున్సిపల్ వార్డ్ నెం.21, ముంతాలమ్మ గ్రామ సర్వే నెం.17, అజిత్ సింగ్‌నగర్ కానీ, విజయవాడ, పి.ఓ. అజిత్ నగర్ (విజయవాడ), కృష్ణా, ఆంధ్రప్రదేశ్, పిన్: 520015	15-03-2024 & Rs. 8,08,825/-	29-05-2024

తేది: 2 జూన్, 2024
ప్రదేశం: ఆంధ్రప్రదేశ్

సం/-
అధీకృత అధికారి
మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

ICICI Home Finance
కార్పొరేట్ ఆఫీసు: ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్, ఐసిఐసిఐ హెచ్ఎఫ్‌సి టవర్, అంధేరి- కుర్ల రోడ్, అంధేరి (ఈస్ట్), ముంబయి-400059, ఇండియా.
ప్రాంచి ఆఫీసు: 2వ అంతస్తు, 40-1-129/1, ఆర్సిసి బిల్డింగ్, మహాత్మా గాంధీ రోడ్, చంద్రమౌలిపురం, విజయవాడ-520010.
(రూల్ 8(6)కు నియమాలను చూడండి)
స్థిరాస్తుల అమ్మకపు ప్రకటన

ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6)కు నియమాలతో చదువబడే ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన.
ఇందుమూలంగా సర్వజనులకు మరియు ప్రత్యేకించి రుణగ్రహీతలు మరియు హామీదారులకు ప్రకటన ఇవ్వడమేమనగా, ఇందు దిగువ వివరించిన స్థిరాస్తి సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తాకట్టు/లార్డ్‌చేయబడినది, దానిని ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిచే **లాంఛనప్రాయంగా స్వాధీనంచేసుకోబడినది.** మరియు దానిని ఇందు దిగువ ఇచ్చిన సంక్షిప్త వివరాల ప్రకారం "ఏది ఎక్కడ ఎలా ఉన్నది అది అక్కడ అలాగే ఉంటుంది" ప్రాతిపదికన విక్రయించబడుతుంది.

క్ర. సం.	రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/ హామీదారులు/పట్టుబద్ద వారసులు పేరు, రుణ ఖాతా నం.	ఏవేని తెలిసిన రుణభారాలతో సెక్యూర్డ్ అసెట్ వివరాలు	బకాయి మొత్తాలు	రిజర్వు ధర / ధరావత్తు	ఆస్తి పరిశీలన తేదీ & సమయం	వేలం తేదీ & సమయం
(A)	(B)	(C)	(D)	(E)	(F)	(G)
1.	నయ్యుద్ నజీర్ బాషా (రుణగ్రహీత), నయ్యుద్ రజియా బేగం (సహ-రుణగ్రహీత), లోన్ అకౌంట్ నం. LHVJW00001415399 & LHVJW00001415389	"ఆర్ఎస్ నం.20/8, చేగిరెడ్డిపాడు, గ్రామం కందులపాడు, మైలవరం, జగ్గయ్యపేట నా" విజయవాడ, ఆం.ప్ర.-521180.	Rs. 16,62,933/- May 22, 2024	Rs. 17,92, 800/- / Rs. 1,79,280/-	జులై 01, 2024, ఉ॥ 11:00 గం.ల నుండి మ॥ 03:00గం.లు	జులై 10, 2024, ఉ॥ 02:00గం.ల నుండి మ॥ 03:00గం.లు.

మా వేలం ఏజెన్సీ **గ్లోబ్ టెక్** యొక్క వెబ్‌సైట్ (URL Link- https://BestAuctionDeal.com) పై ఆన్‌లైన్ వేలం నిర్వహించబడుతుంది. **జులై 09, 2024న సా.5.00గం.ల వరకు** తదుపరి వడ్డీతో పూర్తి బకాయిలను చెల్లించవలసిందిగా తాకట్టుదారులకు నోటీసు ఇవ్వబడుచున్నది, విఫలంచెందిన ఏదైతే, ఈ సెక్యూర్డ్ అసెట్స్‌ను పై షెడ్యూల ప్రకారం విక్రయించబడుతుంది.
ఆసక్తిగల బిడ్డరుదారులు **జులై 09, 2024న సా.04:00గం.లు** లేదా ముందుగా **ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్, 2వ అంతస్తు, 40-1-129/1, ఆర్‌సిసి బిల్డింగ్, మహాత్మా గాంధీ రోడ్, చంద్రమౌలిపురం, విజయవాడ-520010** వద్ద (కాలం ఇ ని చూడండి) ధరావత్తు (ఐఎండి)/ఆర్‌టిజిఎస్/ డిమాండ్ డ్రాఫ్ట్ (డిడి)ని దాఖలుచేయవలెను. పై పేర్కొన్న సమయం ప్రకారం ఆసక్తిగల బిడ్డరుదారులు వారి ఆఫర్‌ను దాఖలుచేయలేక పోతే, వారు సంతకంచేసిన టెండరు పత్రాల కాపీని ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్, **ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్, 2వ అంతస్తు, 40-1-129/1, ఆర్‌సిసి బిల్డింగ్, మహాత్మా గాంధీ రోడ్, చంద్రమౌలిపురం, విజయవాడ-520010** వద్ద **జులై 09, 2024న లేదా ముందుగా సా.05.00గం.లకు** ముందు దాఖలుచేయవచ్చును. ధరావత్తు డిపాజిట్ డిమాండ్ డ్రాఫ్ట్ను **విజయవాడ** వద్ద చెల్లుబాటయ్యగా **"ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్-వేలం"** పేరున నేషనలైజ్డ్/షెడ్యూల్డ్ బ్యాంకు నుండి డిమాండ్ డ్రాఫ్ట్ (డిడి)ని డిపాజిట్‌చేయవలెను.
పరిశీలన, వేలం యొక్క నియమాలు& నిబంధనలు లేదా టెండర్లు దాఖలుచేయుటకు సంబంధించిన ఏవేని తదుపరి సందేహాల కొరకు, దయచేసి సంప్రదించండి: **ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌ను 79920807300** పై లేదా **మా సేల్స్& మార్కెటింగ్ పార్టనర్ నెక్సెన్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌**ను సంప్రదించవచ్చును.
ఏవేని తదుపరి కారణాలు చూపకుండానే ఏవేని లేదా అన్ని బిడ్స్‌ను తిరస్కరించు అధికారాలను అధీకృత అధికారి అధికారాలు కలిగియుంటారు.
అమ్మకం యొక్క వివరణాత్మక నియమాలు& నిబంధనల కొరకు, దయచేసి దర్శించండి: https://www.icicihfc.com

తేది: జూన్ 02, 2024
ప్రదేశం: విజయవాడ.

అధీకృత అధికారి
ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర
Bank of Maharashtra
ONE FAMILY ONE BANK
జోనల్ ఆఫీసు, విజయవాడ, 1వ అంతస్తు, ఇన్సినిటీ ప్లాజా, దోర్ నెం.59ఏ-21-7/3, పై స్కూల్ రోడ్, పటమట, విజయవాడ, ఆం.ప్ర-520070, టెలి: 0866-2431225

డిమాండ్ నోటీసు

(సెక్యూరిటి ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3(1)తో చదవగల ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ చట్టం, 2002 (SARFAESI) యొక్క సెక్షన్ 13(2) క్రింద)
బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర, విజయవాడ బ్రాంచ్ తో దిగువ రుణగ్రహీత యొక్క ఖాతాలు ఎన్‌పిఏగా వర్గీకరించబడినవి, దిగువ పేర్కొన్న తేదీని SARFAESI చట్టంలోనిలోని సెక్షన్ 13(2) క్రింద నోటీసును బ్యాంకు జార